ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 29.09.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో 565 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది.

2. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

3. తెలంగాణలో మహిళా సాధికారత ఒక ఉద్యమంగా పురోగమిస్తోందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వ్యాఖ్యానించారు.

4. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలు హైకోర్టులో అఫిడవిట్ లు దాఖలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

**SEC:**

తెలంగాణలో 565 స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల యింది. ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు , తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొత్తం 5 దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. 565 మండలాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఎంపీటీసీ , జడ్పీటీసీ స్థానాలకు వచ్చేనెల 23 , 27 తేదీల్లో రెండు దశల్లో

ఎన్నికలు జరుగుతాయి. వార్డు మెంబర్లు , సర్పంచ్ ఎన్నికలు వచ్చేనెల 31 , నవంబర్ 4, 8 తేదీల్లో మూడు దశల్లో జరుగుతాయి. ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ నవంబర్ 11వ తేదీన జరుగుతుందని, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగిన రోజే కౌంటింగ్ నిర్వహిస్తా రని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని చెప్పారు.

## MIDDAY

**<u>నాగర్ కర్నూల్ జిల్లా - కలెక్టర్</u>**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 214 ఎంపీటీసీ, 20 జడ్పీటీసీ, 464 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, రాజకీయ నాయకులు ఎన్నికల కోడ్‌ను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

పిటిసి, వనపర్తి

**BHATTI:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ఈరోజు మధిర క్యాంప్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక, పాలనా వ్యవస్థలను ధ్వంసం చేశారని, అయితే తమ ప్రజా ప్రభుత్వం పథకం ప్రకారం క్రమేణా తప్పులను సరిదిద్దుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు రైతులు, మహిళలు, యువత హృదయాలను ఆకర్షించాయని చెప్పారు.

**PTC, KMM**
**GOVERNOR:**

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు శిల్పారామం సమీపంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం జరుగుతున్న కృషిని కొనియాడారు. స్వయం సహాయక సంఘాలు నడుపుతున్న స్టాళ్లను అభినందించారు. గ్రామీణ ఆవిష్కరణలు, పరిశ్రమకు, సరస్ మేళా అద్దం పడుతుందని అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క గవర్నర్ వెంట ఉన్నారు. కాగా, ఒడిస్సా, ఈశాన్య రాష్ట్రాలతో పాటు 20 రాష్ట్రాలకు చెందిన 150 పైగా ఇక్కడ స్టాళ్లను ఏర్పాటు చేశారు.

**PN**

**CANTEEN:**

5 రూపాయలకే అల్పాహారం అందించే ఇందిరమ్మ క్యాంటీన్ ను ఖైరతాబాద్‌లోని మింట్ క్యాంపస్‌లో జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. మంత్రి, మేయర్‌లు స్వయంగా లబ్ధిదారులకు అల్పాహారం వడ్డించి, వారితో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సబ్సిడీతో హరే కృష్ణ హరే రామ సంస్థ సహకారంతో పేదలకు అల్పాహారం , భోజనం 5 రూపాయలకే అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, తదితరులు పాల్గొన్నారు.

**SDP**

**KTR:**

భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉందని, అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు దీమా వ్యక్తం చేశారు. ఈరోజు తెలంగాణ భవన్ లో ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం పోయిందని, బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ టిడిపి సీనియర్ నేత ప్రదీప్ చౌదరిని పార్టీ లోకి ఆహ్వానిస్తూ తారక రామారావు

బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకు బలపడుతుందని, కాంగ్రెస్ కు ఘోర పరాజయం తప్పదని విమర్శించారు.

**PN**

**<u>సీతక్క</u>**

హైదరాబాద్, నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి ధ నసరి అనసూయ సీతక్క ఈరోజు హజయ్యారు. ఇటీవల మరణించిన 18 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల మేరకు చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ… తెలంగాణ ఉద్యమంలో ప్రజల అకాంక్షల మేరకు తమ ఉద్యోగాలు ఉంటాయే ఊడతాయో అనే ఆలోచన కూడా లేకుండా ప్రతి ఒక్కరు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నా రని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ సి.హెచ్. ప్రియాంక , తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ నోట్

<u>పొన్నం ప్రభాకర్</u>

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయానికి తాము కట్టుబడి ఉన్నామంటూ బీజేపీ, BRS, సీపీఎం, సీపీఐ, జనసమితి పార్టీలు, కుల సంఘాలు తెలంగాణ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి అఫిడవిట్ సమర్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేసారు. ఇందుకోసం తనతో పాటు మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి అన్ని పార్టీల అధ్యక్షులను కలుస్తామని తెలిపారు. ఈరోజు మంత్రి హైదరాబాద్ గాంధీభవన్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ… సామాజిక న్యాయం కోసం రాజకీయ పార్టీలు హైకోర్టు న్యాయవాదుల బృందాన్ని పంపి న్యాయస్థానానికి అఫిడవిట్

సమర్పింపచేయాలని ఆయన కోరారు. తెలంగాణలో సామాజిక న్యాయం ఆలోచించే వారంతా బలహీన వర్గాల గొంతుకు మద్దతు ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

SDP

**SNSP KMM-S/BYTE**

మహిళలకు వైద్య పరీక్షలు, చికిత్స, అలాగే వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వ స్త నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మని జిల్లా బోనకల్లు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ స్రవంతి ఆకాశవాణికి తెలుపుతూ....

**బైట్ ... డాక్టర్ స్రవంతి**

**PTC, KMM**

<u>**నిర్మల్ జిల్లా**</u>

జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి నంది రామయ్య పిలుపునిచ్చారు. ఈరోజు నిర్మల్ జిల్లా లో కుల నిర్మూలన సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం నిర్మూలనకు, దేశంలో కుల నిర్మూలన కు పోరాడా రని అన్నారు.

పిటిసి, నిర్మల్

**HEART DAY:**

ఈరోజు ప్రపంచ హృదయ దినోత్సవం. హృదయ సంబంధ వ్యాధులు , వాటి నివారణ , ప్రపంచవ్యాప్తంగా వాటి ప్రభావం గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న అంటే ఈరోజు ఈ దినోత్సవాన్ని పాటిస్తారు.

**NSD**

**WEATHER:**

రాష్ట్రంలో వచ్చే 5 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే రాష్ట్రంలో అనేక చోట్ల వచ్చే 7 రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలియజేసింది. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి. గత 24 గంటల్లో 1, 2 చోట్ల వర్షం కురిసింది.

**PN**

| ALL INDIA RADIO : HYDERABAD<br>REGIONAL NEWS BULLETIN 29th SEP, 2025<br>SDP:HR (Released at 16:19) PAGE NO: 01 |
|---|

**WEATHER:** Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next five days. Meteorological Centre said in its daily weather report that light to moderate rain or thundershowers is likely to occur at a few places or at many places over the State during the next seven days. Southwest monsoon has been weak over Telangana. Rain occurred at one or two places over the state during the last 24 hours, the report added. PN 6

**CANTEEN:** Indiramma Canteens offering breakfast at 5 rupees per head in addition to meals at 5 rupees during lunch time have been launched in Hyderabad by in-charge Minister Ponnam Prabhakar and Greater Hyderabad Municipal Corporation (GHMC) Mayor Gadwal Vijayalakshmi today at Khairtabad. Indiramma canteens are a rehashed version of ‘Annapurna Canteens’ providing meals at 5 rupees per head which were initially launched in March, 2014 by the GHMC. The Corporation spends 14 rupees for each breakfast and 24.83 rupees for each meal at Indiramma Canteens, according to a statement issued by GHMC.**SDP8**

**TRAFFIC:** The Rachakonda Traffic Police have announced traffic restrictions and diversions in view of ‘Grand Bathukamma Celebrations’ to be held today at Saroornagar Indoor Stadium near Dilsukhnagar in Hyderabad. More than 10,000 women are expected to participate in an attempt to set a Guinness World Record. The traffic police urged commuters to avoid the stretch between L.B. Nagar and Kothapet till 9 p.m in view of the celebrations. PN 6